
# "చిట్టెలుక"



రచన : శ్రీమతి బి. గీతా

నాకు పెళ్ళయి క్రొత్తగా కాపురానికి వెళ్ళిన రోజులవి. అప్పట్లో మా వారు గుంటూరులో పని చేసేవారు. బ్రాడీపేటలో ఒక చిన్న యిల్లు అద్దెకు తీసుకుని వున్నాం.

ఆ రోజు రాత్రి సుమారు పదిగంటలు అయి వుంటుంది. మావారు ఏవో కబుర్లు చెబుతున్నారు. నేను వింటున్నా, బెడ్‌లైటు మాత్రమే వెలుగుతుంది. బాగా చలిగా వుందని ఫ్యాన్ రెగ్యులేటరు రెండు నంబరుమీద వుంచాను.

ఉన్నట్టుండి గదిలో ఎక్కడ నుండో 'టక్, టక్' అని శబ్దం వినిపించింది. నాకు చిన్నగా భయం వేసింది. "ఏమండీ, ఎక్కడో చప్పుడు అవుతుంది, తలుపు ఎవరైనా చప్పుడు చేస్తున్నారంటారా!" అన్నాను నెమ్మదిగా. మావారు మాటలు ఆపి నిశ్శబ్దంగా విన్నారు. "అవునోయ్, శబ్దం ఎక్కడ నుండి అంటావు" అని తిరిగి నన్ను ప్రశ్నించారు.

'ఏమో' అన్నాను నేను.

మరల శబ్దం వచ్చింది.

ఈసారి మావారు 'ఎవరు' అని అడిగారు. ఒక వేళ వీధితలుపు ఎవరైనా నెమ్మదిగా కొడుతున్నారేమో అని.

జవాబు లేదు. చప్పుడు ఆగిపోయింది. నాకు కాస్త భయం యెక్కువ అయింది. ఆ క్షణంలోనే ఏవేవో ఆలోచనలు. మరో రెండు నిముషాలకి మరల చప్పుడు ప్రారంభం అయింది. మావారు వెంటనే లేచి లైట్ ఆన్ చేశారు. ఒక్కసారిగా నా పాదంమీద ఏదో ఎక్కి పారిపోయింది. అసలే భయంతో ఛస్తున్నానేమో కెవ్వుమని అరిచాను కళ్ళు మూసుకుని.

"అరే ఏమయింది, ఎలుకపిల్లే కదా! దానికే అంత గట్టిగా అరవాలా?" అన్నారు మావారు. గదంతా ఒకసారి చూసి 'ఇదిగో ఈ తలుపుని ఒక మూల కొరుకుతుంది, వాటికి ఏవో ఒకటి కొరకక పోతే పళ్ళు దురద వస్తుందట, అందుకేనేమో తేలిగ్గా కూర్చుని తలుపు కొరుకుతుంది" అన్నారు మావారు.

"దాని తలకాయి, మధ్యలో నేను హడలి చచ్చా మీకే" అన్నాను.

"హమ్మయ్య ఎలుక పుణ్యమా అని ఇంత సేపటికి నీ నోట్లోంచి నాలుగు మాటలు రాలాయి, లేకపోతే ఇందాకటి నుండి నేనే మాట్లాడుతున్నా తప్ప నీ నోట ఒక్కమాట రాలేదు కదా" అన్నారు ఆయన.

"ఏమండీ, నాకు ఎలకంటే చాలా భయమండీ,

దాన్ని ఏదోలా బయటకి పంపేయండి" అన్నా బ్రతిమాలుగుతూ.

"అదేమన్నా కొరుక్కు తినేస్తుందా! ఏమిటి నిన్ను, నువ్వెంత వున్నావు అదెంత వుంది" అన్నారు నవ్వుతూ

"ఏమైనా బాబు, ముందు మీరు దాన్ని బయటకి పంపితేగాని నాకు నిద్రపట్టదు" అన్నాను.

"సరే" అని వీధి తలుపు తెరచివుంచి ఎలుక వెంటపడ్డారు మావారు. పావుగంట సేపు దానితో పరుగెత్తారు నాలుగు గోడల మధ్య, చలికాలం చమటలు పట్టాయి మావారికి. సామాన్లు, బట్టలు చిందర వందరచేసి చివరికి ఎలుకని బయటకి పంపాచు, "హమ్మయ్య ఇప్పుడు నిద్రపడుతుందా" అంటూ వీధి తలుపు వేసి వచ్చారు మా వారు.

'ఈ సమయంలో మన ఇంటికి యెవరైనా వస్తే మనిద్దరం దెబ్బలాడుకుని సామాను అంతా ఇలా చిందరవందరగా పడేసుకున్నాం అనుకుంటారేమో' అన్నారు.

'మీరేం కంగారు పడకండి ఒకవేళ ఎవరైనా వస్తే అసలు విషయం నేను చెబుతాలెండి' అన్నాను.

"చిన్న ఎలుకపిల్లకే యెందుకింత హడావిడి చేయించావు" అన్నారు మావారు.

'ఈ రోజు చిన్నదే కదా అని వదిలేస్తే దానికి ఇక్కడే అలవాటు అయిపోతుంది. దానితోబాటు మరో పదింటిని తీసుకువస్తుంది. అప్పుడు అన్నీ కలిసి ఇల్లు గుల్ల చేసిపెడతాయి. అప్పుడుగానీ ఈ చిన్నదాని సంగతి తెలీదు. అయినా నాకు ఎలుకలంటే భయం అని చెప్పాను కదండీ. రేపు మీరు ఆఫీసు నుండి వచ్చేప్పుడు ఎలుకల మందు తీసుకురండి' అన్నాను.

అ...యెలుకల మందా! అలా చంపడం మహాపాపం కదా! పిచ్చుకమీద బ్రహ్మాస్త్రంలా దానిమీద ఆ వస్త్రం ఉపయోగించడం ఈపాటికి దానికి బుద్ధి



వచ్చివుంటుంది. మరోసారి మన ఇంటికి రాదులే కంగారుపడకు" అని అభయం ఇచ్చారు మావారు.

నాలుగు రోజుల తరువాత మేం సినిమాకి వెళ్ళి వచ్చాం. ఇంట్లోకి వెళ్ళి మావారు లైట్ ఆన్ చేశారు. ఆయన వెనకనే వెళ్ళా, అంతే నా గుండె ఒక్కసారి జారిపోయినట్లయిపోయింది. నాలుగు ఎలుకపిల్లలు ఒకదాని వెనుక ఒకటి జరజర పరిగెడుతున్నాయి. అవి వీధిలో వున్న వొక తూములోకి వెళ్ళిపోయాయి.

'చూశారా? ఆ రోజు వొకటే కదా! అన్నారు. ఈ రోజు అవి నాలుగు అయ్యాయి, రేపు ఎనిమిది అవుతాయి. ఆ తరువాత ... అమ్మో తలచుకుంటేనే భయం వేస్తుంది' అన్నాను.

మావారు వెంటనే ఒక పాతగుడ్డముక్క తీసుకొనివచ్చి అవి వెళ్ళిపోయిన తూములో గట్టిగా కూరేశారు. 'సరేనా, అవి ఎక్కడ నుండి వస్తున్నాయో అన్న రహస్యం తెలిసిపోయింది. ఇక అవి లోపలకి వచ్చే మార్గంలేదు. హాయిగా నిద్రపో' అన్నారు మావారు.

'ఆ! అవి అంత తేలిగ్గా మానేస్తాయా! ఎలుకల మందు తీసుకురాకపోతే రాకపోయారు. కనీసం ఎలుకల బోను అయినా తీసుకురండి. దాంట్లో పట్టి దూరంగా తీసుకువెళ్ళి వదిలేద్దాం' అన్నానేను.

'సర్లే రేపు తీసుకువస్తా' అన్నారు.

మర్నాడు చెక్కతో తయారుచేసిన బోను వొకటి వాళ్ళ కొలీగి దగ్గర నుండి తీసుకువచ్చారు. ఎలుక

కోసం వొక రూపాయి మసాలావడలు కూడా తీసుకొచ్చారు. ఇన్ని ఎందుకండి అని వొకటి వుంచి మిగిలినవి మేం తినేశాం.

ఉదయం లేచి చూసేసరికి మసాలావడ అక్కడే వుంది. బోను తలుపు తెరిచేవుంది. అంటే రాత్రి ఎలుక రాలేదన్నమాట అని నిశ్చయించుకున్నాం. అలాగే నాలుగు రోజుల వరకు ఎలుక జాడ కనిపించలేదు. హమ్మయ్యా ఎలుక పీడ విరగడ అయింది అనుకున్నా. అంతే ఐదవరోజు రాత్రి నేను యెక్కడికి వెళ్ళలేదు ఇక్కడె వున్నాలే అంటూ దర్శనం యిచ్చింది. నాకు వొళ్ళు మండిది. అయ్యో మీరు మళ్ళీ యుద్ధానికి సిద్ధంకండి అంటూ కొళ్ళురి ఈనెల చీపురు మావారి చేతికి అందించాను.

"అది నిన్ను ఏం చెయ్యాదోయ్, మనలాగే అదీ ప్రాణే కదా! మహా అయితే ఇల్లంతా తిరుగుతుంది అంతే కదా!" అన్నారు మావారు.


"అది ఇంట్లో వుంటే నాకు మాత్రం నిద్రపట్టి చావదు దయచేసి మీరు" అని వాక్యం పూర్తి కాకుండానే సరే దానికయినా బుద్ధి వుండాలి ఒకసారి చెబితే, ఊళ్ళో ఇంక ఇళ్ళే లేనట్లు మనింట్లోనే తగలడావా అంటూ వీధి తలుపు తెరిచి వుంచి వొక పావుగంట కుస్తీ పట్టి దాన్ని బయటకు తరిమేశారు. అలసిపోయిన మా వారిని చూసి జాలివేసింది. ఓ గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చి ఇచ్చాను.

గ్లాసు అందుకుంటూ "ఇప్పుడు నీకు హాయిగా నిద్రపడుతుంనా" అన్నారు చిరుకోపంగా

"భేషుగ్గా" అన్నాను.

ఉదయం మావారు ఆఫీసుకి బయలుదేరారు అంతవరకు ఏదో చెప్పాలని అనుకున్నా, యెంత ప్రయత్నించినా గుర్తుకు రావడంలేదు. మావారు వస్తానోయ్ అంటూ మెట్లు దిగారు. నాకు మెరుపులా గుర్తుకొచ్చింది. "ఏమండీ మీరు వచ్చేప్పుడు మసాలా వడలు తీసుకురండి, నాకు కాదు సుమా! మీ చిట్టెలుక్కి" అన్నాను నవ్వుతూ. 'సర్లే' అన్నారు.

ఆ రాత్రి చిట్టెలుక్కి చిట్టి మసాలావడ యెరగా పెట్టి మేం గుర్రుపెట్టి నిద్రపోయాం. రాత్రి ఎలు




కమ్మ ఎప్పుడు వచ్చిందో, చిట్టి మసాలావడ ఎప్పుడు తిందో, చెక్కబోను ఒకప్రక్క యెలా కొరికిందో? బయటికి ఎలా పారిపోయిందో అనే ఆశ్చర్యకరమైన ప్రశ్నలు మాముందు నిలబడ్డాయి.

'అరే, బోను వొకప్రక్క కొరికేసింది మా కొలీగు చూస్తే నానా తిట్లు తిడతాడేమో వాడసలే అదో రకం' అన్నారు మావారు.

'తీగతోచేసిన బోను అయితే చక్కగా వుంటుంది. ఇది ఎలా అయిందో చూశారా!' అన్నాను ఆ తప్పుకి ఆయనే బాధ్యులు అన్నట్లు. "మనలాగే అదీ ప్రాణే అన్నారు కదా! వాటికి కూడా బుర్ర పెరిగి వుంటుంది. ఇదివరకెప్పుడూ యిలా కొరికేవి కాదు, ఈ మధ్యే వాటికి కూడా తెలివి తేటలు పెరిగాయి" అన్నాను. మావారు ఏం మాట్లాడలేదు. ఆయన దానికి సపోర్టు మరి.

నా బాధ పడలేకేమో ఆఫీసు నుండి వచ్చేప్పుడు తీగతో చేసిన బోను, మసాలావడలు తెచ్చారు. యథాప్రకారం వుంచి నిద్రపోయాం. ఉదయం లేచి చూసేసరికి దాంట్లో రెండు ఎలుకలు వున్నాయి. పెద్దపులిని పట్టి బోనులో పెట్టేసినంత ఆనందపడిపోయాను నేను. ఇంకా నిద్రపోతున్న మావారిని అర్జెంటుగా నిద్రలేపి విషయం చెప్పా.

"సరే" అని అటు తిరిగి పడుకున్నారు. అదేం పట్టనట్లు.

'ఏమే, నిన్నట్లా చక్కగా చిట్టి వడతినేసి చక్కా

పోదాం అనుకున్నారటే, మీ తిక్క కుదిరిందా!' అన్నాను బోనులో ఎలకల్ని చూసి. నా భాష వాటికి ఏం అర్థం అవుతుంది. వాటి గోలలో అవి వున్నాయి.

మా వారు నిద్రలేచిన తరువాత సైకిలు మీద వెళ్ళి బోనులోని యెలకల్ని చెరువు దగ్గర వదిలేసి వచ్చారు. సీతను అడవుల్లో వదలివచ్చిన లక్ష్మణుడి ఫేస్‌లో వున్న బాధ అంతా ఆయన ఫేస్‌లో కనిపించింది. నాకు ఏం మాట్లాడడానికి తోచలేదు.

ఆఫీసుకు వెళ్తూ "సాయంకాలం రెడీగా వుండు. రేపు నీ బర్తడే కదా చీర తీసుకోడానికి వెళ్దాం" అన్నారు.

సాయింకాలం బట్టల షాపుకి వెళ్ళాం. ఆనందా కలర్ మీద చిన్న చిన్న ఫ్లవర్స్ డిజైన్, పైట అంచు మీద మూడు పెద్ద పెద్ద ఫ్లవర్స్ ఆ చీర చూడగానే నాకు బాగా నచ్చింది. మావారికి కూడా బాగా నచ్చింది. ఇంతకుముందు ఎప్పుడూ అంత త్వరగా సెలక్షన్ కుదరలేదు. ఎప్పుడు 80%, 90% నచ్చేది. ఈ సారి ఆ చీర మాత్రం 100% నచ్చింది నాకు. అనుకున్న బడ్జెట్ కంటే యెక్కువే అయినా, ఫరవాలేదు తీసుకో నీకు బాగా నచ్చింది కదా అన్నారు. సరే అని తీసుకున్నా.

ఎలుకలు ఉదయం చెరువు దగ్గర వదిలేశారు కదా! వాటి బెడదలేదు ఆ రాత్రి.

"ఏవోయ్, సాయంకాలం సినిమాకి వెళ్ళి వచ్చేప్పుడు హోటల్‌లో భోజనం చేసి వద్దాం. రాత్రికి వంట కార్యక్రమాలు పెట్టుకోకు" అన్నారు ఆఫీసుకు వెళ్తూ.

సాయంకాలం ఐదు దాటింది. నేను తయారయ్యి గుమ్మంలో నిలబడ్డా, ఇంతలో మావారు ఒకసారి చెప్పిన విషయం గుర్తుకొచ్చి నవ్వొచ్చింది. వాళ్ళ మేనేజరుగారు ఇలా అన్నారట:

ఏవోయ్ మీరు యెప్పుడైనా మీ ఫేమిలీతో షాపింగ్‌కిగాని, సినిమాకిగాని వెళ్ళే ప్రోగ్రాం పెట్టుకుంటే టైముకి వెళ్ళండి. తీరా నేను ఏదో చెప్పానని వుండిపోయి, ఇంటికి వెళ్ళే మా మేనేజర్ రాక్షసుడు నన్ను వదలలేదు. ఈ స్టేట్‌మెంటు వ్రాయమన్నారు. ఆ లెటర్స్ టైప్ చేయ్యమన్నారు. ఎప్పుడూ ఇంతే నువ్వు ప్రత్యేకంగా త్వరగా రమ్మని

మీ సంతృప్తికి...

TRADEMARK
Geneva
TIRUPUR 63860..

Regd No.
A-29252/80

* గార్డెన్ ఫైన్
* కూల్‌టెక్స్ ఫైన్
* బాయ్ బాయ్
* బ్రీఫ్
* ట్రంక్
* పాకెట్ టిప్‌నోవ్ పాంటీ
* సుప్రీమ్ ఫైన్

—: తయారించువారు :—

Phone : 22891

GENEVA KNITTERS, 15-C, Stans Road, 1st Street, TIRUPUR-638 602.


చెప్పినప్పుడే ఆలస్యం అవుతుంది అంటూ తెలుగు సినిమాలోలోగ వాళ్ళముందు నన్ను నానా తిట్లు తిట్టి, వాళ్ళచేత మరో నాలుగు తిట్లు తిట్టించకండి అలా అని యెప్పుడుబడితే అప్పుడు వెళితే ఒప్పు కొనేదిలేదు సుమా అని అన్నారట. వాళ్ళ మేనేజరు గారు కాస్త సరదా అయిన వారట.

అనుకున్నట్టుగానే 5-30 కి ఇంటిముందు వాలేరు మావారు. ఇద్దరంకలసి సినిమాకి వెళ్ళి హెూటల్‌లో భోజనం చేసి ఇంటికి వచ్చేసరికి రాత్రి 10-30 అయింది. క్రొత్తచీర విడిచి అది మడతపెట్టే ఓపిక లేక స్టాండ్‌మీద వేశాను. 'క్రొత్తచీర నీకు బాగా నప్పిందోయ్, అది నీకోసమే తయారుచేసినట్లున్నారు, నీవు కడితే చీరకి అందం వచ్చింది' అన్నారు మా వారు.

ఉదయం చీర మడతపెడదామని తీశాను. అంతే నా నోట మాట రాలేదు. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఆ ఎలుక కనపిస్తే పీకపిసికి చంపేయాలి అన్నంత కోపం వచ్చింది. అది రాత్రి ఎప్పుడు వచ్చిందోగాని బంగారంలాంటి చీర కొరికిపారేసింది. దాన్ని బోనులో పట్టి ఊరు చివర పారేయించానని కొపంతో నామీద కక్ష తీర్చుకున్నట్టుంది అనుకున్నా. మా వారికి చూపిస్తే ఫీలవుతారేమో! ఆయనకి కూడా చీర బాగా నచ్చినట్టుంది. రాత్రి చాలసార్లు అన్నారు చీర బాగుందని. ఈసారి ఆయనకి కూడా కోపం వచ్చి ఎలుకల మందు తెచ్చిపెడతారేయో అను కుని చీర చూపించి విషయం చెప్పాను.

'అరే, యెలుక మళ్ళీ వచ్చిందా! నీ పిచ్చిగానీ నువ్వు ఎంతదూరం తీసుకెళ్ళి వదిలినా అవి మళ్ళా ఏదోలా ఇంటికి వచ్చేస్తాయట. నీకు చెప్పినా విని పించుకోవని చెప్పలేదు' అన్నారేగాని ఏమాత్రం బాధపడలేదు.

నాకు మాత్రం కోపం ఆగలేదు. 'మీరు వచ్చే ప్పుడు కాస్త యెలుకల మందు తీసుకురండి, ఈ యెలుక నా ప్రాణానికి విలన్‌లా తయారయింది' అన్నాను కోపంగా.




'ఏమిటి? దానికి మందుపెట్టి చంపేస్తావా! జీవ హింస మహాపాపమే' అన్నారు తాపీగా.

సరే ఈయనతో చెబితే లాభం లేదనిపించింది. ఆయన ఆఫీసుకి వెళ్ళిన తరువాత మా పనిమనిషి చేత యెలుకల మందు తెప్పించి, రాత్రి అన్నంలో కలిపి మావారికి తెలియకుండా ఒకమూర జాగ్ర త్తగా పెట్టాను. హమ్మయ్యా ఈసారి దీనిపీడ విరగడ అయిపోతుంది అనుకున్నాను.

ఉదయాన్నే పనిమనిషికి తలుపు తీసి వచ్చి ఎలుకకు పెట్టిన అన్నం తిందో, లేదో అని చూశాను. తిందో, లేదో అర్థం కాలేదు. ఒకవేళ తింటే కొద్దిగా తిందేమో, దానికది చాల్లే అనుకుని ఇల్లంతా వెతి కాను యెక్కడైనా చచ్చిపడివుందేమోనని. ఎక్కడా కనిపించలేదు. సరే ఛస్తే యెక్కడికి పోతుంది కొద్ది సేపు తరువాత మళ్ళీ వెతకవచ్చులే అనుకున్నాను.

పనిమనిషి ఇల్లంతా తుడిచి, మందు కలిపిన అన్నం, తుక్కు కలిపి వీధిలో పెంటమీద పారే సింది. ఓ అరగంట తరువాత వీధిలో ఏవో అరు పులు వినిపిస్తున్నాయి. ఎవరినో కొట్టేస్తా, నరికేస్తా అంటున్నారు యెవరో. నాకేం అర్థంకాక వీధి తలుపు తీసి బయటకు చూశా. అప్పటికి మావారు ఇంకా నిద్ర లేవలేదు.

వీధిలో పెంటకుప్ప దగ్గర బాగా బలిసిన నాలుగు కోళ్ళు చచ్చి పడివున్నాయి. "ఎవడురా వీటిని చంపింది, ధైర్యం వుంటే యెదురుగా రమ్మను. నా సత్తా చూపిస్తా అంతేగాని నా కోళ్ళు ఏం చేశాయి"

అంటూ అరుస్తున్నారు మా ఇంటికి రెండిళ్ళవతల వున్నాయన. ఆయన్ని చూస్తేనే నాకు చచ్చేంత భయం. T. V. మహాభారతంలో రాక్షసుడులా వుంటాడు. పెద్ద పెద్ద మీసాలు, నల్లని విగ్రహం.

ఇంతలో మా పనిమనిషి ఆ పెంటకుప్ప దగ్గర చచ్చివున్న కోళ్లని చూస్తూ 'ఓలమ్మో! యిందాకా నేను పారేసిన యెలుకలమందు కలిపిన అన్నం తినిగానీ చచ్చిపోలేదు కదా!' అంటూ నోరు జారింది. అలా జారిన రెండు మాటలు ఆ రాక్షసుడి చెవుల్లో పడ్డాయి. అంతే విజృంభించేశాడు అతను. అప్పుడు అతన్ని చూస్తే ట్రిక్ ఫోటోగ్రఫీలో శ్రీకృష్ణ భగవానుని విశ్వరూపం చూసినట్లు అయింది.

'ఎవడురా! నా కోళ్ళకి యెలుకల మందు పెట్టి చంపేసింది. రా-బయటకి నీ అంతం చూస్తా. పోలీ స్టేషన్‌లో అప్పచెబుతాను' అంటూ మా ఇంటివైపు వచ్చాడు.

నేను గబగబా లోపలికి వెళ్ళిపోయాను. అప్పుడే నిద్రలేచి మావారు ఏమయింది అన్నారు. నా నోట మాట రాలేదు. ఆయనే వీధిలోకి వెళ్ళారు. విషయం అర్థం అయిందనుకుంటాను. ఆ రాక్షసుడ్ని నెమ్మదిగా మామూలు రూపంలోకి తీసుకువచ్చారు. పొరపాటు జరిగిందని క్షమాపణ చెప్పి చివరికి ఒక్కో కోడికి అరవై చొప్పున మొత్తం రెండువందల నలభై వాడి చేతిలో పెట్టి లోపలికి వచ్చారు.

మౌనంగా కూర్చున్నారు. ఆయనకి మరీ కోపం వచ్చినప్పుడు అలా మౌనంగా వుండిపోతారు. నాకు మాత్రం చాల బాధ అనిపించింది. నన్ని నాలుగు తిట్టవచ్చు కదా! అలా తిట్టనందుకు నాకు ఏదోలా అనిపించింది.

'సారీ...మీకు తెలియకుండా పనిమనిషిచేత...' అని చెప్పబోతున్నా. నాకు అంతా అర్థం అయింది చెప్పక్కర్లేదు అన్నట్లు సైగ చేశారు.


# క థా ం జ లి

[ చక్కని కథల మాసపత్రిక ]

విడిప్రతి ... వెల. 1.00

సంవత్సర చందా ... రూ. 25.00

(రెండు ప్రత్యేక సంచికతోసహా)

నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హిగ్గిన్‌బాథమ్స్ బుక్ స్టాల్సులో

దొరుకును.

**క థా ం జ లి**

నెం. 10. మురుగేశ ముదలివీధి,

మదరాసు - 600 079.


'చూశావా, నువ్వు ఒకటి చేద్దాం అనుకుంటె మరొకటి అయింది. అవి కోళ్లే కనుక సరిపోయింది. మరో విధంగా జరిగివుంటే ఏమయ్యేది. ఈ విషపు మందులతో చాల జాగ్రత్తగా వుండాలి. అందుకే వాటిని ఉపయోగించడం నా కిష్టంలేదు" అని ఆయన మనసులో రెండు మాటలు చెప్పేశారు.

ఆ రోజంతా వీధిలోని వాళ్ళు మా ఇంటివైపు, నా వైపు క్రూరంగా చూశారు. ఎలుకమ్మ నేను ఇక్కడే వున్నా అంటూ ప్రత్యక్షం అయింది.

నేను మావారి వైపు దీనంగా చూశాను.

"కంగారుపడకు త్వరలో మరో ఇంట్లోకి మారిపోదాం. నాకూ ఈ వాతావరణంలో వుండాలి అనిపించడంలేదు" అన్నారు మావారు.

★